తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రచ్చం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
11 ఏప్రిల్ 2025
సంపుటి : 286
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## యంగ్ ఇండియా నా బ్రాండ్

### సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్

**విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం**
**యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.**
**యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపనలో రేవంత్**

హైదరాబాద్ తరంగాలు

ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం -మిగతా 2 లో



## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

- ప్రతి ఒక్కరు దీనిని హర్షించాల్సిందే
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. -మిగతా 2 లో



## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాంకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్ తరంగాలు

ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు -మిగతా 2 లో




## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

- హైదరాబాద్‌లో పలు చోట్ల ఈదురు గాలుల వర్షం
- అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసీ సూచన

హైదరాబాద్, తరంగాలు

హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత -మిగతా 2 లో

## కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....
# కక్షసాధింపులు



- హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేత
- అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!'
- నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కేటీఆర్

హైదరాబాద్ తరంగాలు

ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ -మిగతా 2 లో



## ట్రంప్‌కు చైనా కౌంటర్

-చర్చలకు మా తలుపులు తెరిచే ఉంటాయి..
-బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు
కవ్వింపు చర్యలకు భయపడం- చైనా

అమెరికా,

అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా భారీగా (125 శాతం) ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక సుంకాలపై అమెరికాతో చైనా ఒప్పందం -మిగతా 2 లో



## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

వారిని అంగన్ వాడీలో చేర్పించాలి
పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి
అధికారులకు సూచించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,

బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్ వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన -మిగతా 2 లో

## జింకలు చనిపోయినా
# పట్టించుకోరా



-చెట్లను నరికివేస్తే చర్యలేవీ
-కంచె గచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం
-మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్ తరంగాలు

: చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును -మిగతా 2 లో

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

- ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ
- నివేదిక సమర్పించిన ప్రభుత్వం



హైదరాబాద్, తరంగాలు

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక -మిగతా 2 లో

# యంగ్ ఇండియా నా బ్రాండ్

(మొదటి తరువాయి)

మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి ఛైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

(మొదటి తరువాయి)

నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు- ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదురుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు- వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ- కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కాంగ్రెస్ అంటేనే కబ్జాలు.... కక్షసాధింపులు

(మొదటి తరువాయి)

అంటే కమీషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

(మొదటి తరువాయి)

కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ-ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

(మొదటి తరువాయి)

ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

(మొదటి తరువాయి)

నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇ÷ూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

## ట్రంప్‌కు చైనా కౌంటర్

(మొదటి తరువాయి)

కుదుర్చుకుంటుందని తాను భావిస్తున్నట్లు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంపై చర్చించేందుకు జిన్‌పింగ్ నుంచి మాకు ఫోన్ కాల్ వస్తుందని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు.ట్రంప్ వ్యాఖ్యలపై చైనా తాజాగా స్పందించింది. ఈ మేరకు కౌంటర్ ఇచ్చింది. చర్చలకు తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.

## జింకలు చనిపోయినా పట్టించుకోరా

(మొదటి తరువాయి)

ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది.

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

(మొదటి తరువాయి)

కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు.

# అకాల వర్షాల సమయంలో మామిడి తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
ఇప్పుడు మామిడి పండ్ల అభివృద్ధి దశలో ఉన్నది. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి కత్తుల నాగరాజు అకాల వర్షాలు కురుస్తున్నప్పుడు మరియు కురిసిన తర్వాత రైతులు మామిడి తోటల్లో ఈ క్రింది యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలియజేస్తున్నారు. వీలైనంత వరకు నీటిని 24 గంటల లోపు బయటకు పంపాలి. మరియు నీరు నిలిచిపోయే పరిస్థితులను నివారించడానికి ఎత్తైన కట్టలతో సరైన పారుదల సౌకర్యాన్ని అందించాలి. గాలికి దెబ్బతిన్న కొమ్మలను కత్తిరించి కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా బోర్డో పేస్ట్ పూయాలి.తెగుళ్ల వ్యాప్తికి అనుకూలంగా ఉండే పడిపోయిన పండ్లను సేకరించి దూరంగా నాశనం చేయాలి.నిరంతర వర్షపాతం కారణంగా పక్షి కన్ను తెగులు మరియు బాక్టీరియా వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి, వీటిని కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా మరియు అవసరాన్ని బట్టి స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ మరియు టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ కాంబినేషన్ 6 గ్రాముల ముందు 60 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా నియంత్రించవచ్చు.అధిక వర్షపాతం వల్ల అన్ని రకాల రసం పీల్చే తెగుళ్ల బారిన పడే అవకాశం ఉంది (పిండినల్లి, తేనెమంచు పురుగులు), వర్షం ఆగిపోయిన తర్వాత ఇమిడాక్లోప్రిడ్ 1 మి.లీ లేదా అసిఫేట్ 1.5 గ్రా లేదా క్లోర్‌పైరిఫాస్ 2 మి.లీ లీటర్ నీటికి పురుగుమందులను పిచికారీ చేయాలి. మామిడిలో తామరపురుగులు వర్షాలకు అనుకూలంగా ఉంటాయి కాబట్టి ఫిప్రోనిల్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.తడి మరియు తేమ కారణంగా, పండ్ల ఈగలు గుడ్లు పెట్టే అవకాశాలు ఉన్నాయి. తోటలలో పండ్ల ఈగ (ఎర) ఉచ్చులను ఏర్పాటు చేయడం ద్వారా దీనిని పర్యవేక్షించవచ్చు. (ఎకరానికి 10-20 లింగాకర్షణ బుట్టలు).తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు మరియు అధిక పగటి ఉష్ణోగ్రతలు ఉద్యాన పంటలపై బూజు తెగులుకి అనుకూలంగా ఉండవచ్చు, నియంత్రించడానికి, లీటరు నీటికి హెక్సాకోనజోల్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.వడగళ్ల వాన నుండి పండ్ల నష్టాన్ని నివారించడానికి పండ్లను పండ్ల సంచులతో కప్పాలి.వడగళ్ల వాన ప్రభావిత ప్రాంతంలో వర్షాల అనంతరం పొటాషియం నైట్రేట్ 10 గ్రా/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

# నూతన వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
మహబూబాబాద్ స్థానిక ముస్లిం మైనార్టీ సహోదరులందరూ గురువారం వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికోసం మహబూబాబాద్ మెహబూబియా మసీదు నందు అందరూ కూర్చొని కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ యందు కన్వీనర్ గా మహమ్మద్ ఇక్బాల్,ఇస్లాం ఆశిర్రా కమిటీ అధ్యక్షుడు. అదేవిధంగా అడ్వైజర్స్ కమిటీగా మహమ్మద్ ఫరీద్, మరియు మహమ్మద్ ఖలీల్ వీరితోపాటు గైడెన్స్ సలహాదారులుగా ముక్తి అలంగిర్ సహాబ్ మౌలానా అబ్దుల్ లతీఫ్ సహా మౌలానా సైద్ అహ్మద్ రైజ్వి ఆఫీస్ అబ్దుల్ హమీద్ కమిటీ మెంబర్స్ గా మహమ్మద్ వాహెడ్,మహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ జాకీర్ హుస్సేన్, మహమ్మద్ ఇబ్రహీం అలీ, షేక్ ఆసిఫ్ అలీ, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ అక్సర్, యూసుఫ్ భాయ్ మేస్త్రి, మహమ్మద్ నహీం, మహమ్మద్ ఇస్మాయిల్,మహమ్మద్ ఖాజా పాషా, బాబు మహమ్మద్ జాకీర్ షేర్, చాంద్ పాషా, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్, మహమ్మద్ రియాజ్ భాయ్ మహమ్మద్ నజీర్ బాయ్, మహమ్మద్ అక్రమ్, మహమ్మద్ ఉఫ్రాన్ షేక్ జావిద్,మహమ్మద్ ముక్తార్ అలీ, మహమ్మద్ అస్లం, మహమ్మద్ ముబీన్, మహమ్మద్ మునీర్, మరియు యూత్ సోషల్ మీడియా గా ఎండి అమీర్ ఖాన్ తో పాటు 20 మంది యువకులను ఎన్నుకోవడం జరిగింది.

# చిన్నారులను ఆశీర్వదించిన లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
గూడూరు మండలం, బొద్దుగొండ గ్రామానికి చెందిన ఆత్మీయ సోదరుడు ఐడిబిఐ బ్యాంకు ఉద్యోగి కొట్టె రంజిత్ కుమార్, శిరీష దంపతుల కుమార్తె, కుమారుడు చిరంజీవులు జెస్సీ, రిషీ ల నూతన ఫల పుష్ప వస్త్రాలంకరణ, పంచకట్టు వేడుక మహబూబాబాద్ ఎస్సార్ ఫంక్షన్ లో జరగగా హాజరై చిన్నారులకు పట్టు వస్త్రాలు బహుకరించి ఆశీర్వదించిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, న్యాయవాది దర్శనం రామకృష్ణ, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు, అంబాల శివకుమార్ సోషల్ మీడియా ప్రతినిధి, అంబాల విశ్వనాథ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్**




**కేసముద్రం, ఏప్రిల్ 10, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోగత మూడు రోజుల క్రితం కురిసిన భారీ అకాల వర్షాలకు చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను నష్టపరిచిన వర్షాలతో చిన్న భిన్నమైన రైతుల కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను సంబంధిత వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆరుగాలం కష్టం చేసి దేశానికి అన్నం పెట్టే రైతుల పరిస్థితి అకాల వర్షాలతో చిన్నాభిన్నమైందని ఈ పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి జవాబుదారితనం. పారదర్శకతతో వాస్తవికంగా ప్రభుత్వ అంచనాల మేరకు నష్టపోయిన రైతు కుటుంబాలకు పంట నష్టపరిహారం అందచేయాలని ఈ సందర్భంగా వారుడిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తూరు (పెద్దమోరీ తండా) సారంపల్లి సంజీవరెడ్డి.బాణోత్ బాస్య. బట్టు శ్రీను. మేడి సురేందర్. సుధాకర్. జల్ల సైదులు.శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ టిడిపి శ్రేణులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ లో కలసిన కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్, పోటు రంగారావు టి ఎన్ టి యు సి రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి, సుతార వెంకటనారాయణ టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ,ప్రెమచంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ మాజీఅదికారప్రతినిధి, బోమ్మ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు,నాయకులు హరి .ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యంకు గురైన మహబూబాబాద్ పట్టణ టిడిపి అధ్యక్షులు బోమ్మ వెంకటేశ్వర్లుకు మెరుగైన చికిత్స కోసం ఆర్దిక సాయం కోరగా చంద్రబాబు నాయుడు వెంటనే 5 లక్ష ల రూపాయలు మంజూరు. చేసినందుకు చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశాము.ఇటీవల భద్రాచలం ఐ టి సి ఎలక్షన్స్ లో టి ఎన్ టి యు సి ఘనవిజయం సాధించిన విషయాన్ని బాబు దృష్టికి తీసుకెల్లగా పోటు రంగారావు కు నూతనంగా ఎన్నికైన హరిప్రసాద్ కు, కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ,త్వరలో వారందరినీ కలవడానికి టైం ఇస్తావని తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపెట్టాలి



**కేసముద్రం, ఏప్రిల్ 10, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కూలీలు ఉపాధి హామీ పనులను కోల్పోయినందున వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపెట్టాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఇంచార్జ్ ఆర్ఐ ప్రభాకర్,కి మెమోరాండం ఇవ్వనైనది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలని కమ్యూనిస్టు పార్టీల సూచన మేరకు 2005 సంవత్సరంలో అప్పటి యూపీఏ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది అన్నారు. ఈ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో వేలాదిమంది లబ్ధి పొందారన్నారు. ఈ పథకం సామాన్య ,పేద ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచిందన్నారు. కానీ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడడంతో మున్సిపాలిటీలో విలీనమైన ఐదు గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలు పూర్తిగా కోల్పోయారన్నారు. వేసవి కాలంలో జీవనోపాధిగా నిలిచిన ఉపాధి హామీ పనులు కోల్పోవడంతో కూలీలకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరియు అధికారులు ఉపాధి హామీ కూలీలకు తక్షణమే ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని డిమాండ్ చేశారు. లేనిచో దశల వారి ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, ఎస్కే ఇమామ్, లైసెట్టి భాస్కర్, జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి లేని రెండు కుటుంబాల నిరుపేద పిల్లల ఉన్నత చదువులకై 50000 సహాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్.





**తలకొండపల్లి.మార్చ్ 10 తరంగాలు ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పోలే పల్లిజ్యోతి కుమారస్వామి పిల్లలు సుప్రియ మరియు మణిదీక్షిత్ మరియు మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని మాధవి శ్రీను పిల్లల చదువుల కొరకు గత నాలుగు సంవత్సరాల నుండి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్.నుండి పిల్లల్ని చదివిస్తున్నారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ నిరుపేదలు అయినా ఆరెండు కుటుంబాలకు ఈరోజు 50000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.పిల్లల తల్లులు జ్యోతి.మాధవి.మాట్లాడుతూ తలకొండపల్లి లో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకునే గొప్ప వ్యక్తి తలకొండపల్లి మాజీ జడ్పీటీసి ఉప్పల వెంకటేష్ అని తమ పిల్లల ఉన్నత చదువుల కొరకు 50వేల రూపాయలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు కొండంత అండగా నిలుస్తున్న తలకొండపల్లి మాజీ జడ్పీటీసి.మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అని ఎంతోమంది దగ్గర డబ్బు ఉన్న సహాయం చేసే గుణం ఉండదని మనసున్న మహారాజు ఉప్పల వెంకటేష్ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలోఅంతారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రాములు యాదవ్, ప్రొద్దుటూరు కిషోర్, బూర్గు శ్రీధర్, శ్రీను, నరేష్ నరసింహ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ పైసలిస్తేనే ఫైలు కదిలేది..!!?






**కూసుమంచి- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి దందా..**
**-అన్నీ తానై చక్రం తిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్**
**-సంతకానికే పరిమితమైన సబ్ రిజిస్ట్రార్..**
**-కసరత్తంతా సారు కనుసన్నల్లోనే...**
**-బేరం కుదిరితేనే ఫైలు కదిలేది..**
**-లేకుంటే గంటలు, రోజులు తిరగాల్సిందే.**
**-కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లదే హవా..**
**-నేరుగా వెళితే కొర్రీలు పెడుతున్న వైనం**
**-ఏజెంట్ కోడ్ ఉంటే పరుగులు పెడుతున్న ఫైళ్లు**
**-కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వెలుగుచూస్తున్న వసూళ్ల పర్వం..??**

**పాలేరు ఆర్సీ,10 ఏప్రిల్ (తరంగాలు ).**
అక్కడ అన్ని కాగితాలు సక్రమంగా ఉన్నా అమ్యామ్యాలకోసం కొర్రీలు పెట్టడం ఆ అధికారికి వెన్నతో పెట్టిన విద్య. ఏ హోదాలో వచ్చిన వ్యక్తిని ఎంత వసూలు చేయాలో నిర్ణయించడంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సార్ ది ప్రత్యేక శైలి. నిరక్ష రాస్యులు కార్యాలయంకు వస్తే వారి వేషధారణ, హావభావాలు చూసి వారి వద్ద ఎంత పిండవచ్చో, అదే సూటుబూటు వేసుకుని వస్తే వారి దగ్గర ఎంత లాగవచ్చో ఈయనకు ఈయనే సాటి. ఒకవేళ అడిగినంత ముట్టచెప్పలేదో ఇక ఆ ఫైలు బూజు పట్టాల్సిందే...తిరిగి తిరిగి చెప్పులు అరగాల్సిందే... లేదంటే .కార్యాలయానికి వచ్చే వారు ఏదో రకంగా సారుతో రాజీకి రావాల్సిందే. పాలేరు నియోజకవర్గం రెవెన్యూ మంత్రి ఇలాకలో.కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై , అమలు కాని సిటిజన్ చార్ట్..ప్రభుత్వం కార్యాలయంలో ఏపని ఎన్ని రోజులలో పూర్తవుతుందనేది, స్పష్టంగా ప్రతి ఒక్కరికీ తెలిసే విధంగా సిటిజన్ చార్ట్ అమలు చేస్తుంది. అందులో కంప్యూటరైజ్డ్ ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) జారీ చేయడానికి గంట సమయం, ఈసీ నకలు మ్యాన్యువల్ ఇచ్చేందుకు 24గంటల సమయం, పెళ్లి రిజిస్ట్రేషన్ కోసం గంట ఇలా ప్రతి పనికి ఎంత సమయంలో పని పూర్తిచేయాలో వివరంగా పేర్కొంది. అయితే ఇక్కడ అదేమీ అమలైనట్లు దాఖలాలు కనిపించక పోవడం విచారకరం. అదనంగా ముడుపులు చెంది తేనే పని జరిగేది..ఫైలు కదిలేది. డాక్యుమెంట్ రైటర్లదే తుదినిర్ణయం.. కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మాటునే నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని డాక్యుమెంట్ రైటర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం ఇక్కడ ప్రత్యేకత. కార్యాలయంలో పనికోసం నేరుగా వెళితే అదిలేదు, ఇదిలేదు అని కొర్రీలు పెడుతున్న జూనియర్ అసిస్టెంట్, సబ్ రిజిస్ట్రార్లు..డాక్యుమెంట్ రైటర్ల నుంచి ఫైలు కార్యాలయానికి వస్తే కాసుల పంట పండినట్లే..ఇక ఆఫైలుకు ఎక్కడా బ్రేకులు పడకుండా రిజిస్ట్రేషన్ కావడం ఇక్కడ ప్రత్యేకత. డాక్యుమెంట్ రైటర్లు తయారు చేసే ఫైలుకు సంబంధించిన ఏ విషయంతో వారికి సంబంధంలేదు..ఫలానా రైటర్ నుంచి ఫైలు వచ్చిందంటే సిబ్బందికి కాసుల పంటే. అన్నీ తానై చక్రంతిప్పుతున్న జూనియర్ అసిస్టెంట్ కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పనిమీద వస్తే ముందుగా జూనియర్ అసిస్టెంట్ ను కలిస్తేనే పని పూర్తవుతుందనే, గుసగుసలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంట్ రైటర్లు, సిబ్బంది పరస్పర అంగీకారంతోనే ఈదందా కొనసాగుతున్నట్లు కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్లు చేసే హడావిడి చూస్తేనే తేట తెల్లమవుతుంది.

## సంక్షేమపథకాల పేరుతో వసూళ్లు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇప్పిస్తానని డబ్బులు అడిగితే తోలుతీయండి నాకు చెప్పండి,ఒక్కరికీ ఒక్కపైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.బూటకపు వాగ్ధానాలతో పదేళ్ళు పాలించిన కేసిఆర్ మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసిన పాపం కేసిఆర్ దే.సంవత్సరకాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినం,సన్నబియ్యం ఇచ్చినం, రైతుల కోసం రుణమాఫీ చేసినం, రైతుభరోసా ఇచ్చినం,యువతకు ఉద్యోగాలు ఇచ్చినం,సబ్సిడీ విద్యుత్ ఇచ్చినం,గ్యాస్ సబ్సిడీ ఇచ్చినం ఇలా చెబుతూ పోతే ఎన్నో చేసాం. మోదుగులగూడెం సభలో డాక్టర్ రామచంద్రనాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చురుకలు అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:**
డోర్నకల్ మాజీ కౌన్సిలర్ బోడ అమల హరిలాల్ నాయక్ కుమారుడు దేవీలాల్ వివాహ రిసెప్షన్ కు మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్,డోర్నకల్ లోని (గార్ల- బుద్ధారం రోడ్) లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు దేవీలాల్, హిమబిందు లను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ, మాజీ వైస్ ఎంపీపీ రాయల వెంకటేశ్వర్లు, కడెం బాబు, కిషోర్ జై, బోడ శ్రీను నాయక్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, బొమ్మకంటి వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల దాతృత్వం..

**అంగన్ వాడీ కేంద్రానికి రూ.5 వేల విలువైన కూలర్ అందజేత...**
**గర్భిణీ స్త్రీలు,పిల్లలకు రక్తహీనత గురించి అవగాహన..**



**కేసముద్రం,ఏప్రిల్ 10, (తరంగాలు)**
వేసవి కాలం నేపథ్యంలో చిన్నారుల సౌకర్యార్థం కేసముద్రం మున్సిపల్ కేంద్రం, పాత బజారు లోని అంగన్ వాడీ కేంద్రానికి చెందిన పలువురు చిన్నారుల తల్లిదండ్రులు రూ.5 వేల విలువైన కూలర్ ను విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా పోషణ్ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా గురువారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారులకు రక్తహీనత, హ్యాండ్ వాష్ ,పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్రానికి కూలర్ బహుకరించిన చిన్నారుల తల్లిదండ్రులకు అంగన్వాడీ టీచర్ ఈ.రాజమణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ, అంగన్ వాడీ టీచర్ ఈ. రాజమణి, నాగనబోయిన సునితావెంకటేశ్వర్లు, ముత్యాల నాగమణి, ముల్క చంద్రకళ,వెలుగు సీఏ దొడ్డ అనసూర్య, వద్ది సౌమ్య, వద్ది ఉదయ, మహమ్మద్ నగ్మా, మహ్మద్ జహీరా,బి.శిరీష, ఆశా సుజాత, ఆయా అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జల్ అంగన్వాడి కేంద్రాలు 1,3, లలో పోషణ పక్షం కార్యక్రమం



**ఆమనగల్. ఏప్రిల్ 10 తరంగాలు ప్రతినిధి.**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని వెల్జాల్ సెక్టార్ లోని వెల్జాల్ అంగన్వాడీ కేంద్రాలు 1,3, లలోపోషణపక్షంకార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా చేతులు పరిశుభ్రంగా కడు కోవడం పై లబ్ధిదారులకు సూపర్వైజర్ తిరుమల అవగాహన కలిగించడంజరిగింది.మరియు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల, పల్లెదవఖన డాక్టర్ సంధ్య , అంగన్వాడి టీచర్లు వసంత లక్ష్మి , నస్రీన్ బేగం, ఆశ వర్కర్ సరస్వతి,ఆయాలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## దోపిడి రహిత సమాజ నిర్మాణమే
# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లక్ష్యం

**-శివారపు శ్రీధర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు**
**-సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషన్న స్థూపావిష్కరణ సభ పోస్టర్**



**కేసముద్రం,ఏప్రిల్ 10, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో ఆవిష్కరణ సందర్భంగా శివారపు శ్రీధర్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్, లు మాట్లాడుతు గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ పోరాట నాయకుడు కామ్రేడ్ ముక్తార్ పాషన్న స్తూపం బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో ఈనెల 15/04/2025న దేశంలో పేదోడి రాజ్యం తేవడానికి భూమి భుక్తి పోరాటంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీలను ఏకం చేసే ప్రయత్నంలో 2020 సెప్టెంబర్24న కరోనా మహమ్మారి కాటుకు భలైన అమరుడు తను చేసిన పోరాటాలను తాను కార్యకర్తలకు చూపిన మార్గం ఏకైక బాట నక్సల్బరి పోరాట బాట అంటూ చంద్రపుల్లారెడ్డి ,రామ నరసయ్య, బాటన్న, కోటన్న, కొండన్న తదితర నాయకులు సాగించిన ప్రతిఘటన పోరాట రాజకీయాల ప్రభావంతో నక్సభరి శ్రీకాకుళం సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించినప్పుడే పేదరిక నిర్మూలన జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు జిల్లా నాయకులు కొట్టం అంజయ్య, మండల నాయకులు వాంకుడోత్ హోథిరం, అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు పిన్నోజు చంద్రమౌళి, బెజ్జంకి బ్రహ్మచారి, ఐఎఫ్టియు కాసు సారంగం, పానుగంటి సుధాకర్,తదితరులు పాల్గొన్నారు..

## పెంచిన గ్యాస్ ధర పెంపును
# వెంటనే ఉపసంహరించుకోవాలి..

**-సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జల్లే జయరాజు**



**కేసముద్రం, ఏప్రిల్ 10, (తరంగాలు)**
గురువారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని ఇంటికన్నె గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ముద్ర కోళ్ల శ్రీను ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాస్తారోకోలు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర వస్తువులపై ధరలు పెంచుతూ పేద నిరుపేద మధ్యతరగతి ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు 41% తగ్గిన భారతదేశంలో ఒంట గ్యాస్ ,డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేస్తుందని అన్నారు.దేశంలోని ప్రజలు పనులు లేక పస్తులు ఉంటుంటే దేశంలో బిజెపి మోడీ బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ సభ్యులు పుట్ట ముత్తయ్య, కదిరే రాజు, సోమరపు ఎల్లయ్య , వెంకటరమణ, సావిత్రమ్మ, సమ్మక్క, మమత, రమ, చిర్ర మల్లయ్య,బెజ్జం వినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి

**సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ అన్నారు**



**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (తరంగాలు)**
గురువారం చెన్నారావుపేట మండలం లో స్థానిక ఎంపీడీవో కు గ్రామపంచాయతీ సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండలం కన్వీనర్ జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర .ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది. యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాలకు బడ్జెట్కేటాయించాలి. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు వేతనాలు చెల్లించాలి.అన్నారు పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి అన్నారు, జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినహామీలు అమలుచేయాలి, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలి, వేతనాలు చెల్లించాలి పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలి, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి అన్నారు, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి అని అన్నారు, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా 20000 ఇవ్వాలి అని అన్నారు, పంచాయతీ సి సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిపి మండల అధ్యక్షుడు దూడయ్య ,రాజు, రాజేందర్ మల్లయ్య,వీరేశం, రమేష్ సురేష్ ,రాజు ,శ్రీను ,లింగయ్య వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

# ఉప్పరపల్లి గ్రామంలో ఒకటో నెంబర్ అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు కంటి పరీక్షలు



**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడి ఒకటో నెంబర్ సెంటర్లో అంగన్వాడీ టీచర్ పి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం రోజున నర్సంపేటకు సంబంధించి ఆర్ బిఎస్ కె, టీం-ఏ, పిఎం ఓఓ, వి. రాంచందర్ తో కలిసి పిల్లలకు కంటి సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్మిత మరియు ఏఎన్ఎం జులేఖ పిల్లల ఎదుగుదల లోపం కు సంబంధించి ప్రశ్నలు అడిగి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.పోషకాహారలోపం, జన్యుపరమైన కారణాల వల్ల పిల్లలకు ఆహారం తినిపించాలని తల్లిదండ్రులు సెల్ ఫోన్లు ఇస్తుండటంతో ఆరేళ్లలోపు చిన్నారులకు దృష్టిలోపం ఇతర కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా దూరంగా ఉంచాలిఅనితెలిపారు.తల్లిదండ్రులు. దగ్గరుండి పిల్లలకు కంటి పరీక్షలు చేయించాలి.సమస్యలను ఇప్పుడే గుర్తిస్తే భవిష్యత్తులో ఇబ్బంది ఉండదు. కంటి చూపు మందగిస్తే బోర్డుపై అక్షరాలు కనిపించకచదువులోవెనుకబడతారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ స్మిత, ఏఎన్ఎం జులేఖ, అంగన్వాడి ఆయమ్మ నీలమ్మ, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రెండు నెలల నుండి కూలి వేతనాలు కరువయ్యాయి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి అన్నారు**



**చెన్నారావుపేట ఏప్రిల్ 10 తరంగాలు**
గురువారంచెన్నారావుపేటమండలం పాపాయిపేట గ్రామంలోఉపాధి హామీ కూలీలతో మాట్లాడడం జరిగింది అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గతరెండు నెలల నుండి కూలీ డబ్బులు రావడం లేదని ,చట్టం ప్రకారం వారం రోజులకు ఒకసారి డబ్బులు రావాలి చట్ట విరుద్ధంగా పనులు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు, కూలీలు పనిచేసే ప్రాంతంలో.సరైన సౌకర్యాలు వాటర్ , టెంటు, మెడికల్ కిట్లు, లాంటి సౌకర్యాలు లేక కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఉపాధి హామీ చట్టాన్ని ముందు పెట్టి భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని భూమిలేని నిరుపేదలను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు ,ప్రభుత్వంఉపాధి హామీతో సంబంధం లేకుండా భూమిలేని పేదలను గుర్తించి12వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వం ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు ,ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్నిపకడ్బందీగా అమలు చేయాలని అన్నారు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అక్కడ సౌకర్యాలు ఉన్నాయా లేవాఅనేదిఅధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు జనార్ధన్ రెడ్డి , యాదమ్మ, విజయ బాబు, సరూప విజయ యాకాంబరం , కూలీలు తదితరులు పాల్గొన్నారు

# చెన్నారావుపేట రెండవ అంగన్వాడి సెంటర్లో ఘనంగా అన్న ప్రాసన కార్యక్రమం

**అంగన్వాడి టీచర్ ఎస్. దేవమ్మ ఆధ్వర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం**





**చెన్నారావుపేట ఏప్రిల్ 10 (తరంగాలు)**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి సెంటర్లో టీచర్ దేవమ్మ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన చెలుకలపెల్లి రవళి-రాజు దంపతుల కుమారుడు వేధాన్ష్ కి ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు జి.కవిత, మహిళా సంఘం సిఎ, ఎం.సుధా, ఆశా వర్కర్లు సిహెచ్.మాధవి, కే. వసుమతి, కె.విజయ, పి.అనిత, మరియు రవళి,మానస, రమాదేవి, శోభారాణి, మనిషా, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు

# పడకల్ గ్రామంలో లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి నిర్వహించిన కంటి వైద్య శిభిరం.






**తలకొండపల్లి. ఏప్రిల్ 10. తరంగాలు ప్రతినిధి**
తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలోగత పదిరోజుల లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి వారి నాన్న కీ.శే.జగపాల్ రెడ్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచితకంటి వైద్యశిభిరం సేవలు ఈరోజుతో ముగియనున్న సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్.చైర్మన్&టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూఈ ఉచిత కంటి పౌర చికిత్స శిభిరంలో దాదాపు 700 మంది కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఉచిత కంటిపరీక్షలు నిర్వహించగా, వీరిలో 200 మంది వరకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని,75 మంది కంటి శుక్లాలపేషెంట్లకు విజయవంతంగా సర్జరీలు పూర్తిచేయడం జరిగిందని, 50మందికి పైగా చెన్నై బేస్ హాస్పిటల్ కి రిఫర్ చేసారని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విజయవంతంగా పూర్తి చేసిన లట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి కి మరియు తల్లి సుధామణి దేవి కి వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అలాగే గత పదిరోజులుగా నిర్విరామంగా సేవలు అందిస్తున్న శంకర నేత్రాలయ సిబ్బంది కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోలట్టుపల్లి కృష్ణదేవ్ రెడ్డి తల్లి సుదామణి దేవి వారి కుటుంబసభ్యులు నందినిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి పాటు శంకర నేత్రాలయ సిబ్బంది రాజు మరియుఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి,శ్రీను,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేయాలని చూస్తున్న బిజెపి పార్టీ కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ.



**కల్వకుర్తి. ఏప్రిల్ 10. తరంగాలు ప్రతినిధి**
కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూరాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆదేశాల మేరకుకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆమన్ గల్ పట్టణంలో కళ్యాణి గార్డెన్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర ఇంచార్జ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుచల్లా వంశీచంద్ రెడ్డి.పాల్గొనిమాట్లాడుతూభారత రాజ్యాంగ పరిరక్షణ - మనందరి బాధ్యత.దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగపరిరక్షణలోభాగస్వామ్యమవ్వాలిఆయనకోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందనీ బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మార్చే పనిలో పడిందని త్వరలోనే ప్రజలే బిజెపి పార్టీ కి తగిన బుద్ధి చెప్తారని మొదటి నుండి బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని రాజ్యాంగాన్ని మార్చడం ఎవరి తరం కాదని ప్రతి పౌరుడు తన బాధ్యతగా తీసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీ సీ సీ సభ్యులు,రంగారెడ్డి జిల్లా నాయకులు,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు.వివిధ మండలాల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎన్.ఎస్.యు.ఐ.నాయకులు,గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు





**కేసముద్రం,ఏప్రిల్ 10,(తరంగాలు)**
నమ్మదగిన సమాచారం మేరకు కేసముద్రం రైల్వే స్టేషన్ రెండవ నెంబర్ ప్లాట్ఫారం పై గురువారం సాయంత్రం అక్రమంగా ట్రైన్ ద్వారా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం దాదాపు 7 క్వింటాల బియ్యాన్ని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, పట్టుకొని బియ్యాన్ని స్టేషన్కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక





**గణపురం, ఏప్రిల్ 10 తరంగాలు:**
గణపురం మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నం జగ్గారావు, ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా యాసం హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా కోడగాని అనిల్, పోలు రాజేందర్, ఉప కార్యదర్శిగా కెక్కర్ల నరేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి లారీ ఓనర్లు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామాన్ని తరలించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం





**-నెలరోజులు గడిచినా అధికారులు స్పందించలేదు**
**-గ్రామ తరలింపు పై కదం తొక్కిన పరుషురాంపల్లి గ్రామస్థులు**
**-ఓసి త్రీ ప్రధాన రహదారిపై టెంట్ వేసే ప్రయత్నం**
**-క్రిమిసంహారక మందు డబ్బాలతో వచ్చిన గ్రామస్థులు**
**-పోలీసులు, గ్రామస్థుల మధ్య తోపులాట**
**-గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన పోలీసులు**
**-నాలుగు గంటల పాటు కొనసాగిన ఆందోళన**
**-ఐదు రోజుల్లో సింగరేణి సీఎం డి తో మాట్లాడిస్తానని లిఖితపూర్వక హామీ ఇచ్చిన సింగరేణి జిఎం**
**-జిఎం హామీతో ఆందోళన విరమించిన గ్రామస్థులు**




**గణపురం, ఏప్రిల్ 10 తరంగాలు:**
ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన పరశురాంపల్లిని తరలించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని గురువారం గ్రామస్థులు పెద్ద ఎత్తున ఓసి త్రీ రహదారిపై ఆందోళన చేపట్టారు నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఉదయం ఓసి త్రీ ప్రధాన రహదారిపై బైఠాయించి టెంటు వేసే ప్రయత్నం చేశారు. ఆందోళన కార్యక్రమానికి వచ్చే సమయంలో కొద్ది మంది గ్రామస్థులు తమ వెంట క్రిమిసంహారకమందు డబ్బాలను వెంట తెచ్చుకున్నారు. అవసరమైతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. వారి వద్ద నుండి క్రిమిసంహారక మందు డబ్బాలను లాక్కున్నారు. ఇది ఇలా ఉండగా గత నెల 10న మా గ్రామాన్ని తరలించి న్యాయం చేస్తామని చెప్పిఒకపక్క కాలుష్యం మరోపక్క బ్లాస్టింగ్ మోతలతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు దిగిన పరుశురాంపల్లి గ్రామస్థులకు సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పోలీసు అధికారులు నచ్చజెప్పి నెల రోజుల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరిగి మళ్లీ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాలుష్యం నుండి కాపాడాలంటూ మా గ్రామాన్ని తరలించాలని ఆందోళనకు దిగడంతో ఓసి త్రీ రహదారిపై ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ముందస్తు సమాచారం తెలుసుకున్న పోలీసులు సకాలంలో అక్కడికి చేరుకొని రోడ్డుపై టెంటు వేయకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. పరిస్థితి చేయి దాటి పోతుండడంతో చిట్యాల సిఐ మల్లేష్ , గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి, ట్రైనీ ఎస్ ఐ అమూల్య లు ఆందోళన వద్ద గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు సంయమనం పాటించారు. అయినప్పటికీ తమ సమస్యను పరిష్కరించాలని లేదంటే తమ వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించడంతో పరిస్థితి చేయి దాటి పోతుండడంతో స్థానిక పోలీసులు సింగరేణి అధికారులతో మాట్లాడి సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డిని పిఓ బిక్షమయ్య, మేనేజర్ శ్రీనివాస్ లను ఆందోళన వద్దకు పిలిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గోడును వెల్లబోసుకోగా సింగరేణి జిఎం స్పందించి ఐదు రోజుల్లో గా పరశురాం పల్లి సమస్యను సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్లే విధంగా గ్రామస్థులను అక్కడికి తీసుకెళ్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. సుమారు నాలుగు గంటల పాటు ఓసి త్రీ రహదారిపై ఆందోళన కొనసాగింది.

## ప్రజలపై పెనుభారం మోపుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగానీ సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం పాల్గొని సంయుక్తంగా మట్లాడుతూ అంతర్జాతీయగా గ్యాస్ చమురు ధరలు తగ్గుతుంటే భారతదేశంలో పెరగడం విడ్డూరంగా ఉందనీ కేంద్రంలోబిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ధరలు తగ్గించి ఒకేసారి పెంచడంతో పేద ప్రజలకు భరించలేని భారాన్ని మోపింది వెంటనే కేంద్ర ప్రభుత్వం చమురు ధరలను తగ్గించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ చమురు ధరలను పెంచడానికి నిరసనగా మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్యాస్ చమురు ధరలు తగ్గించాలని నిరసన కార్యక్రమం చేస్తూ నిత్యవసర ధరలు పెరగడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రభుత్వం హిందువుల పేరుతో పబ్బం గడుపుకోవడమే తప్ప దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయపట్టారు. పేదలకు తిండి విద్య ఆరోగ్యం దూర చేయడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని దక్షిణ భారతదేశంలో వ్యాపారస్తులు లక్ష కోట్లు కట్టబెట్టడం కోసం పనిచేస్తుందని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ చమురుల ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న ,ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, సూదగాని వెంకన్న, పల్లె శీను, బోలగానిఅశోకు, జీవికలపల్లి పాండు, సిద్దుల కుమారస్వామి, జీవికలపల్లి గణేష్, బీరకాయల నరసింహ, బీరకాయల పోశయ్య, కట్ల శీను, నరసింహ చారి, గిరబోయిన గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కొత్తజాల,జాల,బూరుగుపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెసు పార్టీ శ్రేణులు పాదయాత్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, డైరెక్టర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు:సిరిగిరెడ్డి మల్లారెడ్డి




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోజున ప్రారంభించి వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ రైతులు, మార్కేట్ కమిటి సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

## మార్కులు వద్దు గ్రేడింగ్ ముద్దు

**డిఈఓకు మెమోరండం అందజేత**

**బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జలందర్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):**
పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానంలో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓకు మెమోరెండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది, విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం, గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు. ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు. రాష్ట్రంలో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్, బట్టిరెడ్డి రవీందర్ రెడ్డి, తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో సన్న బియ్యంతో భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర(ఎం)మండలం రాయిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అందిచిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని మారిపాక లక్ష్మి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో రాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకోసం అందజేసిన సన్న బియ్యంతో పేద ప్రజల ఇంట్లో ప్రతి రోజు పండుగ చేసుకుంటున్నారని అన్నారు. గురువారం రోజు వారితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్ట ధనుంజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్ధులుగౌడ్,మాజీ సర్పంచ్ జెట్ట శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల అంజయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఇంద్రాల స్వామి, మండల సీనియర్ నాయకులు ముద్దసాని చిన్న మల్లయ్య, పెద్ద మల్లయ్య, సుధాగాని శ్రీనివాస్,జెట్ట వెంకన్న, జెట్ట శ్రీశైలం, కప్పే విట్టల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్ట బిక్షపతి, ముద్దసాని అంజయ్య గౌడ్, జెట్ట సిద్ధులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు

**-మా బడిలో చేరండి..మీ భవిష్యత్తుకు మాది భరోసా**

**-బడిబాటలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం**





**గణపురం ఏప్రిల్ 10 తరంగాలు:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉంటాయని గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేపట్టారు. మా బడిలో చేరండి..మీ భవిష్యత్తుకు మాదీ భరోసా.. అని హామీ ఇస్తూ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వచ్చే విద్యాసంవత్సరంలో అడ్మిషన్ల కోసం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం గణపురం ఎంపీపీఎస్ పాఠశాలను ఉపాధ్యాయుల బృందం సందర్శించి, ఐదవ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ మెటీరియల్స్, బిస్కట్ ప్యాకెట్లు, కరపత్రాలు అందేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని పిల్లలకు వివరించారు. ఇంగ్లిష్ మీడియం కోసం ప్రైవేటు పాఠశాలకు వెళితే తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేరి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా ఇంగ్లీషు మీడియంలో డిజిటల్ బోధన చేస్తున్నామని, ఆరవ తరగతి కోసం మా పాఠశాలలో అడ్మిషన్ పొందాలని పిల్లలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సదానందం, పీడి సరిత, డీఎం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థన్నికలను వెంటనే నిర్వహించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు పాల్గొన్న సందర్భంగా రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాసరి పాండు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరుపక, పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలు పెద్ద ఎత్తున పేర్కపోయాయని వాటిని పట్టించుకుని తీర్చే నాథుడే లేడని ఆవేదన వెలులిబుచ్చారు. ఇప్పటికే గ్రామాలలో డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, ఇతర మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు చెప్పుకుందామంటే ఇంచార్జ్ అధికారులు కూడా అందుబాటులో దొరికే పరిస్థితి లేదని అన్నారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కునే పరిస్థితి ఉన్నదని ఆ సమస్యను ఎలా తీర్చగలరని ప్రభుత్వాన్ని పాండు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో రుణమాఫీ, రైతుబంధు పథకాలను పాక్షికంగా అమలు చేశారని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం జాబ్ కార్డు లింక్ పెట్టి ఆ పథకాన్ని కూడా అమలు చేయకుండా చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వము 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఆ మాట కనీసం మాట్లాడటం లేదని అన్నారు. ఇంకా గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ధరలు పెరగడంతో ఇప్పటికే ప్రజలు త్రివంగా ఇబ్బందులు పడుతున్నారు. ఒంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడాన్ని త్రీవంగా ఖండిస్తున్నాం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ కంపెనీలకు లక్ష కోట్లు రాయితులు ఇస్తూ నష్టాన్ని చూపెడుతున్నారని ఈ భారాన్ని పేదలపై మోపుతుందని ఆరోపించారు. 2014 సంవత్సరంలో ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర 399 ఉండేది అని ప్రస్తుతం 950 రూపాయలకు చేరింది అంతర్జాతీయ మార్కెట్ ముడి సరుకులు ధరలు బాగా తగ్గి మోడీ ప్రభుత్వం మాత్రం ధరలు ఎందుకు దించలేదని ప్రశ్నించారు. గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి,మల్లెల శ్రీశైలం, మద్రిపల్లి మల్లయ్య, ఎరుకల పాపయ్య, ఏపూరి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మెయిన్ రోడ్డు వద్ద చలివేంద్రం ఏర్పాటు

**-కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో చలివేంద్రం**

**-ప్రారంభించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ప్రయాణికుల కోసం మరియు ప్రజల కోసం వెసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి గురువారం రోజున ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చలి వేంద్రాన్ని అందరూ వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీఆరెస్ జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కురెళ్ళ తాజామాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్,యాస ఇంద్రారెడ్డి,పారుపల్లి తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొడిమాల యాదగిరి గౌడ్, మండల నాయకులు గనగాని మల్లేశం గౌడ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కొత్తోజు యశ్వంత్, మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, శ్రీ సాయి సేవ సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామా నరేందర్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న, కొండపల్లి అబ్బసాయిలు, గట్టు శంకర్, బీఆరెస్వి మండల సెక్రటరీ జనరల్ గజ్జల్లి మహేష్,దుంప పరుశరాములు,ఏలిమినేటి ఎలెందర్,బీఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,శిగ మల్లేష్ ,బొంత విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమం

**సాయిగూడెం గ్రామంలో పాదయాత్ర**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో జై బాపు, జై బీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జక్క జంగారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు , టౌన్ పార్టీ అధ్యక్షులు ఏంఏ ఎజాజ్, మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురలీధర్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకు కిష్టయ్య, సాయి గూడెం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సురేష్, ఉపేందర్, వెంకటేష్, మల్లేష్, సంపత్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో లబ్దిదారుని ఇంట్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోజనం





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిరుపేద లబ్ధిదారుల కుటుంబంతో కలసి సహపంక్తి భోజనం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు,ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తుల ధర్నా





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కొండాపురం గ్రామం వద్ద బుధవారం రాత్రి కారు ఢీ కొని మహిళా మృతి చెందిన ఘటనకు సంబంధించి మృతురాలి బంధువులు రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారిపై కొండాపురం స్టేజ్ వద్ద బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తుల ధర్నా భారీగా ట్రాఫిక్ జామ్.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## దాచారంలో మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం దాచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నెవురి ధర్మేంద్ర తల్లి నెవురి పిచ్చమ్మ గత వారం రోజుల క్రితం పరమపదించారు. గురువారం రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్ ,బూడిద బిక్షమయ్య గౌడ్, కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్లు ఎలిమినేటి సందీప్ రెడ్డి,దీపికా యుగంధర్ రెడ్డి, రేగటి మల్లికార్జున్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ లావణ్య





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతో పాటుగా మొరిపిరాల, సర్వేపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ వి లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులకు దాన్యము అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు.కేంద్రంలో రైతు సీరియల్ నెంబర్లు నమోదు చేయాలని,సీరియల్ ప్రకారము కాంటవేయాలనీ కేంద్రంలో రైతులకు నీడ సౌకర్యం ఉండేలా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద,అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి,బీసు చందర్ గౌడ్,రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, జె.నగేష్, యాస ఇంద్రారెడ్డి,బొబ్బల ఇంద్రారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,కోరె బిక్షపతి,గడ్డం దశరథ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్,గుండెగాని ఐలయ్య, బండారి సత్యనారాయణ, సుంకుశాల ఎల్లయ్య,గర్దాస్ లింగయ్య, ఏపిఎం పకీరయ్య, సీసీలు లోడి వెంకటేశ్వర్లు గౌడ్,లోడి భాస్కర్ గౌడ్, ఏఈఓ మనీషా,శ్రీకర్, వివోఏలు లావణ్య,శ్యామల, నరసింహ,స్వప్న,శిరీష,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## పల్లేర్ల అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం కార్యక్రమం

**-హాజరైన ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు(ఎం) మండలం పల్లేర్ల గ్రామంలో గురువారం రోజున అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణిశ్రీ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాలలో అధిక పోషక విలువగల పదార్థాలు ఉంటాయని గర్భిణీలు బాలింతలు ఈ ఆహారాన్ని తీసుకోవాలని, గర్భవతులు బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. తల్లులకు,గర్భిణీ స్త్రీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మాధవి, అండాలు,మేఘాలత మరియు చిన్నారులు,తల్లులు, గర్భవతులు,తదితరులు పాల్గోన్నారు.

# శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజలో పాల్గొన్న







**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ కృతజ్ఞతలు తెలిపిన నెల్లుట్ల కురుమ సంఘం**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం రోజున జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో కురుమ కుల బాంధవులు మరియు కురుమ కుల ఆడపడుచులు జల్లకడువలు ఎత్తుకొని ఒగ్గుడోల్ల చప్పుడులతో, నా పీరా నాదములతో ఊరేగింపుగా గుడి ప్రాంగణంకు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కురుమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమ కులస్తులు డోళ్ల చాప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని, నెల్లుట్లలో ఇంత అంగరంగ వైభోపేతంగా బీరప్ప స్వామి గుడిని నిర్మాణం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కురుమ కులస్తులు విద్య రంగంలో రాజకీయ రంగంలో ముందుండాలని కోరారు. కురుమ కులస్తులకు ఎక్కడ ఇబ్బంది ఉన్నా నేను అండగా ఉంటానన్నారు. వారికి నెల్లుట్ల కురుమ సంఘం తరఫున కృతజ్ఞతలు.

# మిర్చి రైతులను దోసుకుంటున్న దళారీలు




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా వ్యాపితంగా మిర్చి పంటను పండించిన రైతులకు పంట అమ్ముకోవటానికి మహబూబాబాద్ వస్తే సిండికేట్ అయిన వ్యాపారులు మిర్చి రైతులను దోచుకుంటున్నారని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఆరోపించారు. నేడు మహబూబాబాద్ లోని పార్టీ కార్యాలయం లో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడి పంటలు తీస్తే మార్కెట్లో దళారీలు వ్యాపారులు ధర తగ్గించడంతోపాటు, చిల్లర కొనుగోళ్ల వద్ద తూకం లో మోసాలు కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మార్కెట్ నిండిపోయిందని మిర్చి తేవద్దని మార్కెట్ శాఖ చెప్తుంటే కోల్డ్ స్టోరేజీలు చిల్లర కంట దారులు కొనుగోలు చేస్తూ మార్కెట్ శాఖ కొనుగోలలో లెక్కలు చూపించటం జరుగుతుందని అన్నారు. మహబూబాబాద్,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ శాఖ కమిటీలు మార్కెట్కు పంట తెచ్చిన రైతులు వారి సమస్యలను గాలికొదురుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజా ప్రతినిధులు వ్యాపార వర్గం చేసుకుంటున్న చీకటి ఒప్పందాల వల్ల మిర్చి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆయన అన్నారు. కోల్డ్ స్టోరేజ్ లో జరుగుతున్న కొనుగోళ్ల అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చిల్లర కంటాల వాళ్లు మార్కెట్ కమిటీతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని దీనిపై ప్రజా ప్రతినిధులు స్పందన లేదని అన్నారు. మిర్చి క్వింటాల్కు గత సంవత్సరం 22000 ఉంటే నేడు 11 వేలకు పడిపోతుంటే రైతు తెచ్చిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయని ఆరోపించారు. మిర్చి వేసిన ప్రతి రైతు కంటిలో కన్నీరు,అప్పులు మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ స్పందించి మిర్చి కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలకు పై విచారణ జరిపించాలని లేదంటే ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిళ్ళ కంటి సూర్యం, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య, టియుసిఐ జిల్లా నాయకులు పాడిన బీకు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య జన్మదిన వేడుకలు



**-శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు**

**-క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, మహిళలు**





**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 10,(తరంగాలు):** హనుమకొండ, కనకదుర్గ కాలనీలోని వరంగల్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాసం రేషన్ కార్డు దారుల పర్యవేక్షణ





**-రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.**

**-వేసవి నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు.నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు దారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ పథకంలో వర్తించే అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. నెల్లికుదురు మండలం రేషన్ దుకాణం నెంబర్ 1, ను తనిఖీ చేసి డీలర్ మద్ది బుజ్జమ్మ తో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్ కార్డు దారులందరికి అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు ఎండాకాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను రైతులకు కల్పించాలని సూచించారు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రస్తుత ఎండాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్స్ పరిధిలలో ముందస్తు వైద్య క్యాంపులు నిర్వహించాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆరోగ్యపరంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వినతి పత్రాలతో వినకుంటే విజృంభణ చేస్తాం





**-ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య .. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్.**

**-భద్రాచలం ఐటిడిఏ ముందు భారీ ధర్నా నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఎం ఎస్ పి, ఎ హెచ్ పి ఎస్.నేతలు..**

**-బయ్యారం మండలం కొత్తపేట శివారు దుబ్బగూడెంలోని 153 సర్వే నెంబర్ లో 6 ఎకరాల భూమిని గుంజుకోవాలని ధర్నా**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** బయ్యారం మండలం కొత్తపేట శివారు దుబ్బ గూడెం సమీపంలోని కాటమయ్య దేవాలయం సమీపంలో సర్వేనెంబర్ 153 లోని సుమారు 6 ఎకరాల భూమిని, అగ్రవర్ణానికి చెందిన బండి సైదులు బండి నరేష్ గత కొన్ని సంవత్సరాలుగా, కౌలు రూపంలో తీసుకొని యజమానికి బెదిరించి భయభ్రాంతులను చేసి ఆ యొక్క భూమిని అక్రమించుకున్నాడు.ఆ భూములను ఆక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలని గురువారం భద్రాచలం ఐటిఐ ఎదుట ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఏ హెచ్ పి ఎస్ (తుడుండెబ్బ)- సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ.బయ్యారం మండల ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం, వన్ ఆఫ్ 70 చట్టం, పిసా చట్టం ఉన్న అమలు లో వున్న ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ, స్థానిక తాసిల్దార్ గారికి అనేకసార్లు దరఖాస్తులు సమర్పించిన, స్థానిక తాసిల్దార్ పట్టించుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఐటిడిఏ కోర్టు, ఆర్డిఓ కోర్టు, హైకోర్టు ఈ భూమి గిరిజనులకే చెందుతుంది అని తీర్పు ఇచ్చింది.ఈ తీర్పు వచ్చి 25 సంవత్సరాలు అవుతున్న కూడా స్థానిక తాసిల్దార్ ఆ భూమినీ ఆక్రమించిన అగ్రవర్ణాలకు చెందిన బండి సైదులును బండి నరేష్ లను ఆ భూమి నుండి ఖాళీ చేయించడం లేదు, ఇప్పటికీ 25 సంవత్సరాల అవుతున్న ఎందుకు అగ్రవర్ణాలకు సపోర్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు.2016లో కోర్టులు తీర్పులిచ్చిన స్థానిక కోర్టును చట్టాలను మండల రెవెన్యూ అధికారులు ధిక్కరిస్తూన్నారు అని, తాసిల్దార్ పట్టించుకోవడం లేదు అని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిల పేరయ్య ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ తెలిపారు. అధికారులు గనుక ఈ భూమిని స్వాధీనం చేసుకోకపోతే,మా సంఘాల ఆధ్వర్యంలో మేమే భూమిని అక్రమించుకొని పేదలందరికీ గుడిసె లేపించి పేదలకు పంచుతామని అన్నారు.ఇప్పటికైనా స్పందించాలని బయ్యారం మండల తహసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్, ఎం ఎం ఎస్, తుడుందేబ్బా నాయకులు,ఎల్ హెచ్ పి ఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు భూక్యా ప్రవీణ్ నాయక్,మేకల లత, ఎండి రజియా, కత్తుల రేణుక,కొప్పుల నాగమణి, సమ్మక్క, సూర్య, వాణి, సుహాసిన్, తిరుపతి, వినీష్ మాదిగ,పెరియార్ రాజా, రమణయ్య,రమేష్,గోపాల్ రెడ్డి,నాగరాజు నాయక్, గిరి నాయక్,వెంకటేశ్వర్లు, సామ్య నాయక్,చిన్న తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఎం హనుమంతరావు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు బుధవారం రోజున ఆకస్మికంగా తుర్కపల్లి, రాజాపేట, యాదగిరిగుట్ట మండలాలలోని తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేసినారు. రైతులకు సంబంధించిన సమస్యలు, రాజీవ్ యువ వీకాసం స్కీమ్ కు సంబంధించి అప్లయ్ చేసుకుంటున్న యువకులకు సంబంధించిన ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను సమయానుకూలంగా అందచేయాలని అన్నారు.

## ఎంపిడిఓ ఆఫీసును సందర్శించిన జడ్పీ సిఈఓ





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య అధికారి ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయాన్నీ సందర్శించారు. వారు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పురోగతిపైన మరియు రాజీవ్ యువ వికాసం పైన సమర్పించిన అప్లికేషన్ల జాబితాను పరిశీలించారు. ఈమె వెంట ఎంపిడిఓ రాములునాయక్, ఎంపిఓ పద్మావతి, సూపరింటెండెంట్ లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## సన్నబియ్యంతో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మహబూబాబాద్ మండలం, జరుపులతండ గ్రామ పంచాయతీ, పరిధిలోని చీకటి చింతల తండలోనీ సన్న బియ్యం లబ్ధిదారులైన, బానోతు గోవింద్ గృహంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితర అధికారులు,ఈ సందర్భంగా కలెక్టర్ గోవిందు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మన ఊరు - మన బడి కింద ఆగిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలి

**-డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్.**

**-డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.**

**-పెండింగ్లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పథకం కింద ఆగిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సాయి కుమార్, గుగులోతు సూర్య లు మాట్లాడుతూ.మన ఊరు మనబడి బాలుర పాఠశాలకు 42 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం వివిధ పనులు, పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ ఏర్పాటు చేయగా సగంలోనే పనులు ఆపేశారని,తద్వారా పాఠశాల ఆవరణలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, జంతువుల సైతం సంచరిస్తున్నాయని, పిల్లలకు కనీసం మరుగుదొడ్లు లేక, టాయిలెట్స్ కు బయటికి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పాఠశాలలో కనీసం విద్యార్థులకు కనీసం తాగడానికి మంచినీటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మనబడి మన ఊరు కింద మంజూరైన నిధులు విడుదల కాక పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని, ఆగిపోయిన పనులను తక్షణమే పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. జిల్లా కేంద్రంలో ఉన్న పాఠశాలకే ఇన్ని సమస్యలు ఉంటే, గ్రామీణ ప్రాంతంలో ఉన్న పాఠశాలల పరిస్థితి ఏంటిదని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఆ పనులను పూర్తి చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యాశాఖ ఆఫీసులను ముట్టడి చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు సురభి సాయి, చీకటి చరణ్, ప్రవీణ్, వినయ్, పవన్, గణేష్,అజయ్,సుధీర్,నవీన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతగుట్ట యాదగిరిపల్లి రోడ్లను మరమ్మత్తు చేయాలని ఈఈ ఆఫీసులో వినతిపత్రం అందచేసిన సిపిఐ



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మరియు పట్టణంలోని పాతగుట్ట, యాదగిరిపల్లి రోడ్లను వెయ్యాలని, గాంధీనగర్ నుండి నల్ల పోచమ్మ వరకు గుంతలు పడ్డ రోడ్లను మరమ్మతు చేయాలని మరియు పట్టణ బ్రిడ్జి కింద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఈ ఈ కార్యాలయంలో సూపర్డెంట్ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

## డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ రచించిన గ్రంధాలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** గురువారం మహబుబాబాద్ జిల్లా ఆర్ అండ్ బి ఈ ఈ బానోత్ భీమ్లానాయక్ నీ మర్యాద పూర్వకంగా కలుసుకొని డాక్టర్ తాళ్ళపల్లి. యాకమ్మ రచయిత రచించిన గ్రంథాలు బహుకరించిన సోమారపు వీరస్వామి సామాజిక కార్యకర్త,మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాదన ఉధ్యమనేత షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం (ఎస్సీ ఆర్ పి ఎస్) మహబుబాబాద్ జిల్లా అధ్యక్షులు.మరియు స్థానిక కోర్టు ఆవరణలో డాక్టర్ బాబా సహాయబ్ భీమ్ రావు అంభేద్కర్ విగ్రహ నిర్మాణ నిర్వాహన అధ్యక్షులు ఫౌండర్ అంభాల కృష్ణయ్య, ఎస్ సి ఆర్ పి ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కుక్కముడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 26న జాబ్ మేళా

జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్ డి ఓ రవి





**గణపురం,ఏప్రిల్ 10 తరంగాలు:** ప్రభుత్వ,ప్రవేట్, కార్పొరేట్ వివిధ శిక్షణ సంస్థల భాగస్వామ్యం తో ఈనెల 26న భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు తగ్గట్టుగా వివిధ కంపెనీలతో ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. జాబ్ మేళాలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనాలని ఈ సందర్భంగా ఆర్డీఓ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ వ్యవసాయ అధికారి ఐలయ్య మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ సూపర్వైజర్లు ఆశా వర్కర్లు, గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముత్యంగౌడ్ దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ తాజామాజీ సర్పంచ్లు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 10(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహడ్ గ్రామంలో తాజామాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ముత్యంగౌడ్ ఫోటోకి నివాళి అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్,లాగ్గాని రమేష్ గౌడ్, నాయిని నర్సింహారెడ్డి, పెసరు గోపాల్ రెడ్డి,కల్వల అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోత్తోజు యశ్వంత్ ,బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బెజ్జనబోయిన మహేష్, నిమ్మనగోటి గణేష్,ఆకుల బాలరాజు,బుర్ర జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికుల హక్కుల కోసం శ్రమించిన

-కామ్రేడ్.... విమల రణదీవే.

-సిఐటియు పట్టణ కార్యదర్శి ....కుమ్మరికుంట్ల నాగన్న.

-దార స్నేహ బిందు

-శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు** మహిళా కార్మిక నాయకురాలు బీటీ విమల రణదీవే జయంతి కార్యక్రమం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట నాగన్న, దారా స్నేహ, బిందు, శ్రామిక మహిళ జిల్లా నాయకురాలుహాజరై మాట్లాడుతూ1915 ఏప్రిల్ 10న మహారాష్ట్రలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. తన చిన్న వయసులోనే, 12-13 ఏళ్ల వయసులో, స్వాతంత్ర్య ఉద్యమంలో సేవాదళ్ వాలంటీర్‌గా పని చేరారు. 15 ఏళ్ల వయసులో విదేశీ వస్త్రాల దుకాణం ముందు నిరసన ప్రదర్శనలో పాల్గొని అరెస్టు అయ్యారు.1939లో బీ.టి. రణదివేను వివాహం చేసుకున్న విమల్ కార్మిక నాయకుడు అయిన (బీటి రణదేవ్) భర్త అడుగుజాడల్లోనే, వారి వివాహం జరిగిన రోజునే ఆయన భూగర్భంలోకి వెళ్లాల్సి వచ్చింది. విమానల్ రణదివే తన కుమారుడు రెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు రెండేళ్లపాటు జైలులో గడిపారు. ఆమె జీవితంలో అనేక సంవత్సరాలు భూగర్భంలో గడిపారు, ముఖ్యంగా ఎమర్జెన్సీ సమయంలో.విమానల్ రణదివే ముంబైలో కార్మికులను సంఘటితం చేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. ఆల్ ఇండియా ప్లాంటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ తొలి ప్రధాన కార్యదర్శిగా, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ (ఏఐఎఫ్ఏ డబ్ల్యూహెచ్) స్థాపక అధ్యక్షురాలిగా, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) కార్యదర్శిగా, మరియు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) కేంద్ర కమిటీ సభ్యురాలిగా సేవలు అందించారు... సమాజంలో అడుగడుగున మహిళలు వివక్షతకు గురవుతున్నారని ఈ వివక్షత మీద ఉక్కుపాదం మోపాలని ఉద్యమించిన గొప్ప కార్మిక నాయకురాలు విమల రణదేవ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ఎక్కడైతే మహిళా కార్మిక లోకానికి అన్యాయం జరుగుతుందో అక్కడ పోరాటానికి వెనకాడకూడ దని అన్నారు ఈ కార్యక్రమంలో దుర్గ రావు బాలు కాంతి మంగ చిలికి నాగమ్మ మాన్ని విమల రాని బాలు లక్ష్మణ్ రవి హచ్చలి సునీత అనిత దుర్గ పద్మా తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలి







-సిపిఎం పార్టీ పట్టణ కమిటీ

-ఆధ్వర్యంలో రోడ్డుపై గ్యాస్ సిలిండర్లతో నిరసన.

**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు 9సార్లు పెట్రోలియం గ్యాస్ ఉత్పత్తుల ధరలు పెంచి ప్రజలపై భారాల మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు సగానికి సగం తగ్గిపోయినప్పటికీ మన దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంచడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు ప్రజలకు ఉచితంగా ఇస్తామనీ ఒక ప్రక్క చెబుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదలు మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతున్నారు అని అన్నారు.పెట్రోలియం ఉత్పత్తులైన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం అంటే ప్రజలు కొనే అన్ని నిత్యవసర సరుకులు ధరలు పరోక్షంగా పెంచడమేనని అన్నారు.ధరలు ఒక వైపు పెంచుతూనే ఆ భారం ప్రజలపై పడదనీ అబద్ధాలు చెప్పడం మరి ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు... తక్షణమే పెంచిన పెట్రోలియం ఉత్పత్తులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేసారు, లేనియెడల ప్రజాగ్రహానికి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం గురి కాక తప్పదని, ప్రజల తరఫున సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు. అలవాలా వీరయ్య.పాపారావు.సమ్మెట రాజమౌళి. దూడ్డెలా రామ్మూర్తి.కుంట ఉపేందర్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు చిపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. హేమ నాయక్. చాగంటి భాగ్యమ్మ. వంకుడోతు రమాదేవి. పంజాల ఉపేంద్ర. లాలయ్య. గౌని వెంకన్న.యామగాని వెంకన్న. పులి గుజ్జు వెంకన్న.బానోతు ప్రకాష్. భూక్యా రాజేష్.తదితరులు పాల్గొన్నారు.

# సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 10 తరంగాలు:** ఇల్లందు,మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలి ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆద్వర్యంలో అఖిల పక్ష నేతల వినతి.సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలని, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలని గార్ల మండల అఖిల పక్ష నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గార్ల మండల కో అపరేటివ్ సొసైటీ కార్యాలయంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆద్వర్యంలో అఖిల పక్ష నేతలు ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా అఖిల పక్ష నేతలు మాట్లాడుతూ ఫిబ్రవరి 16, 2016న తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం, రోళ్ళపాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ. 7,926.147 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం ఇల్లందు,మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాల లోని 24 మండలాల ప్రజలకు త్రాగు, సాగు నీళ్ళు అందించడమేనని వారన్నారు. 2018 లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ ప్రాజెక్ట్ వ్యయం 13,243.50 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం, వైరా, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళ పాడును రద్దు చేసి ఇల్లందు,మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్రలు చేశారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం సరైంది కాదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు, సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా ( డి పి ఆర్)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్థిరికరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య అభివర్ణించారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదని తెలిపారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు, తాగునీరు అందించాలని అఖిల పక్ష నేతలు తమ వినతి పత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నింటిపై తగు న్యాయ విచారణ చేపట్టేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, సిపిఐ రాష్ట సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ రావు, బి ఆర్ ఎస్ గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గూగులోత్ సక్రు, సిపిఎం నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, నాగేంద్ర పవన్ కుమార్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పి. బిక్షపతి, టిడిపి నాయకులు రంగరాజు శివాజీ, మాళోత్ మాన్యా నాయక్, ఎం ఆర్ పి ఎస్ గార్ల మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాస రావు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు డి కిషన్, డి ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు మాళోత్ శాంతి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాగం లోకేష్, నాయకులు బొడ్డు నరసింహ రావు దేశపాక మురళీ, డి సక్రు , ఎన్.సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఒకేసారి భారీగా పెరిగిన ధరలు.. తులంపై..



గత వారం రోజుల నుంచి క్రమంగా దిగి వస్తున్న బంగారం ధరలు.. ఇప్పుడు రికార్డ్ సృష్టించింది. ఏప్రిల్ 10న ఉదయం 6 గంటల సమయానికి స్వల్పంగా పెరిగిన బంగారం ధర.. పది గంటల సమయానికి రికార్డ్ స్థాయిలో ఎగబాకింది. తులం బంగారంపై ఏకంగా రూ.2,940 వరకు పెరిగింది. ఇక వెండి విషయానికొస్తే కిలోపై రికార్డ్ స్థాయిలో పెరిగింది. కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ఉదయం 6 గంటల సమయానికి రూ.92,900 ఉండగా, అది 10 గంటల సమయానికి రూ.95,000 వరకు వెళ్లింది.ప్రస్తుతం ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,750కి చేరుకోగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,530 వద్దకు చేరింది. ఇక బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,600 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,380 వద్ద ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,600 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.93,380వద్ద కొనసాగుతోంది. బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా బంగారం ధరలు తగ్గుతున్నాయి. ఇందులో ఎన్నికలు, ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు వంటి పెద్ద కారణాలు ఉన్నాయి. గోల్డ్‌మన్ శాక్స్ ప్రకారం, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెంట్రల్ బ్యాంకుల ద్వారా బంగారం కొనుగోళ్లు పెరుగుతున్నాయి. ఇది రాబోయే కాలంలో బంగారం ధరలు పెరిగే అవకాశం ఉంది.

## ఆ మారుతీ కారుపై బంపర్ ఆఫర్.. ఏకంగా రూ.లక్ష తగ్గింపు

భారతదేశంలోని అగ్రశ్రేణి కార్ల తయారీదారులు తమ కార్లను ఆకట్టుకునే ఆఫర్లతో పాటు వివిధ రకాల డిస్కౌంట్లలో కస్టమర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విభాగంలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి కూడా చేరింది. మారుతీ కంపెనీకు సంబంధించిన దాని హాట్ సెల్లింగ్ మోడల్‌లలో ఒకటైన ఫ్రాంక్స్ కారుపై మంచి డిస్కౌంట్లను ప్రకటించింది. మారుతీ ఫ్రాంక్స్ మోడల్‌పై మంచి ఆఫర్ కోసం ఎదురు చూస్తుంటే ఇదే సరైన సమయం. వివరాల ప్రకారం మారుతీ బ్రాండ్ ఫ్రాంక్స్ కారుపై దాదాపు లక్ష రూపాయలకు ప్రయోజనాలను అందిస్తోంది. ఫ్రాంక్స్ కారుపై ప్రకటించిన రూ.లక్ష డిస్కౌంట్స్‌లో రూ. 35,000 విలువైన నగదు తగ్గింపు, రూ. 43,000 విలువైన వెలాసిటీ కిట్ యాక్సెసరీ ప్యాకేజీ, రూ. 15,000 స్క్రాపేజ్ ప్రయోజనం, రూ. 10,000 ఎక్స్చేంజ్ బోనస్ ఉన్నాయి. ఈ ఆఫర్



ప్రస్తుతానికి ఏప్రిల్ నెల వరకు చెల్లుతుంది. అలాగే ఈ ఆఫర్ స్టాక్ లభ్యతను బట్టి కూడా ఉంటుంది. ఆసక్తి ఉన్న కస్టమర్లు సంబంధిత వివరాలను పొందడానికి సమీపంలోని అధీకృత డీలర్‌షిప్‌ను సందర్శించాలని మారుతీ ప్రతినిధులు చెబుతున్నారు. మారుతి సుజుకీ ఫ్రాంక్స్ ప్రారంభ ధర రూ. 7.52 లక్షలు కాగా, టాప్ మోడల్ రూ. 12.88 లక్షల వరకు (అన్నీ ఎక్స్-షోరూమ్) ఉంటుంది. మారుతీ ఫ్రాంక్స్ కారు 10 కంటే ఎక్కువ వేరియంట్లలో అందుబాటులో ఉంది. కస్టమర్లు తమ అవసరానికి అనుగుణంగా పరిపూర్ణ ట్రిమ్‌ను ఎంచుకోవడానికి వీలు కల్పిస్తుంది.ఈ కారులో 2 పెట్రోల్, 1 సీఎన్‌జీ వేరియంట్‌లో అందుబాటులో ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఈ కారు మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. అలాగే మైలేజ్ విషయానికొస్తే ఈ మోడల్ ట్రిమ్‌ను బట్టి 20.01 నుండి 22.89 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

## మార్కెట్‌ను షేక్ చేస్తున్న టాప్ ఫోన్స్..

### కెమెరా విషయంలో తగ్గేదేలే..!

-నథింగ్ ఫోన్ 2 ఏ ఫోన్ రూ.19,384కు కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో ఓఐఎస్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన సెన్సార్ కెమెరాతో పాటు 32 ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వస్తుంది. అయితే గైరో ఈఐఎస్‌తో 4కే వీడియో రికార్డింగ్ మృదువైన, అధిక-నాణ్యత వీడియోలను నిర్ధారిస్తుంది.

-పోకో ఎక్స్7 స్మార్ట్ ఫోన్ ఇటీవల కాలంలో ది బెస్ట్ కెమెరాతో వచ్చే స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. పోకో ఎక్స్7 ధర రూ.18,999. ఈ ఫోన్‌లో ఓఐఎస్‌తో 50 ఎంపీ ప్రధాన సెన్సార్, 8 ఎంపీ అల్ట్రావైడ్, మల్టీ షాట్స్ కోసం 2 ఎంపీ మాక్రో లెన్స్‌తో వస్తుంది. 20 ఎంపీ సెల్ఫీ కెమెరాతో సూపర్ ఫొటోలను ఆశ్వాదించవచ్చు.



-రియల్‌మీ పీ3 5జీ ఫోన్ ఇటీవల కాలంలో మార్కెట్‌లో ది బెస్ట్ కెమెరా ఫోన్‌గా నిలిచింది. ఈ ఫోన్ ధర రూ.16,999గా ఉంది. స్మార్ట్ అండ్ క్లియర్ ఫొటోల కోసం పీడీఏఎఫ్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరాను, పోర్ట్రెయిట్ షాట్ల కోసం 2 ఎంపీ డెప్త్ సెన్సార్‌తో వస్తుంది. 16 ఎంపీ సెల్ఫీ కెమెరా స్పష్టమైన సెల్ఫీలను పొందవచ్చు. 4కే వీడియో రికార్డింగ్ ఫీచర్ ఈ ఫోన్ ప్రత్యేకత.

-రెడ్‌మీ నోట్ 14 స్మార్ట్‌ఫోన్ రూ. 17,999కు అందుబాటులో ఉంది. ఈ ఫోన్‌లో 50 ఎంపీ ఓఐఎస్‌తో ప్రారంభించిన ప్రధాన కెమెరా, 8 ఎంపీ అల్ట్రావైడ్, సౌకర్యవంతమైన షూటింగ్ కోసం 2 ఎంపీ మాక్రో లెన్స్‌తో వస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 20 ఎంపీ సెల్ఫీ కెమెరాతో మంచి నాణ్యతతో ఫొటోలను తీసుకోవచ్చు.

-వివో టీ4ఎక్స్ ఫోన్ కేవలం రూ.13,999కు కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లో పీడీఏఎఫ్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరా, వివరణాత్మక పోర్ట్రెయిట్ల కోసం 2ఎంపీ డెప్త్ సెన్సార్‌తో వస్తుంది. 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా ద్వారా స్పష్టమైన సెల్ఫీలను తీయవచ్చు. అతి తక్కువ ధరకే 4కే వీడియో రికార్డింగ్‌కు మద్దతు ఇచ్చే ఫోన్‌గా నిలిచింది.

## అర్ధ శతకంతో ఢిల్లీని గెలిపించిన రాహుల్.. చిన్నస్వామిలో ఆర్సీబీకి రెండో ఓటమి

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళు ్లతున్న ఢిల్లీ చిన్నస్వామిలో రాయల్ ఛాలెంజర్స్(%=జదీ%)కు చెక్ పెట్టింది. పవర్ ప్లేలో కీలక వికెట్లు పడినా అదరని బెదరని కేఎల్ రాహుల్(93 నాటౌట్) అర్ధ శతకంతో విజృంభించాడు. సాధికారిక ఇన్నింగ్స్ ఆడి జట్టును ఆదుకున్నాడు. ట్రిస్టన్ స్టబ్స్(38 నాటౌట్)తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును గెలుపు బాట పట్టించాడు. దాంతో, ఢిల్లీ ఆడుతూపాడుతూ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. సొంత మైదానంలో వరుసగా రెండో ఓటమి మూగట్టుకుంది ఆర్సీబీ .టేబుల్ టాపర్స్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ పైచేయి సాధించింది. సొంతగడ్డపై విజయం రెండో స్థానానికి ఎగబాకాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆశలపై నీళ్లు చల్లింది. తొలుత 163 చిన స్వల్ప ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కష్టాల్లో పడింది. 3 ఓవర్లకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. యశ దయాల్ బౌలింగ్‌లో ఫాఫ్ డూప్లెసిస్(2) రజత్ పటిదార్‌కు క్యాచ్ ఇచ్చాడు. కాసేపటికే ఫ్రేజర్ మెక్‌గుర్క్(7)ను భువనేశ్వర్ వెనక్కి పంపాడు. జితేశ్ శర్మ ఒడుపుగా అందుకున్నాడు. దాంతో, 10 వద్దనే ఢిల్లీ 2 కీలక వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్ అభిషేక్ పొరెల్(7), అక్షర్ పటేల్(15)లు ధాటిగా ఆడే క్రమంలో వికెట్



పారేసుకున్నారు. 54కే నాలుగు వికెట్లు పడిన ఢిల్లీని కేఎల్ రాహుల్(93 నాటౌట్)ఆదుకున్నాడు. టాపార్డర్ వెనుదిరిగాక ఢిల్లీపై ఒత్తిడి పడింది. కానీ, రాహుల్ కూల్‌గా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. యశ్ దయాల్ వేసిన 14వ ఓవర్లో సింగిల్ తీసి అర్ధ శతకం సాధించాడు. 37 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో హాఫ్ సెంచరీ కొట్టి జట్టును ఆదుకున్నాడు. యువకెరటం ట్రిస్టన్ స్టబ్స్()తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. హేజిల్‌వుడ్ వేసిన 15వ ఓవర్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాది 22 రన్స్ రాబట్టాడు. మరోవైపు ట్రిస్టన్ స్టబ్స్(38 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించాడు. సుయాశ్ బౌలింగ్‌లో 4, 6 కొట్టిన ఈ చిచ్చరపిడుగు.. భువీ వేసిన 17వ ఓవర్లో రెండు ఫోర్లు సంధించాడు. అనంతరం దయాల్ బౌలింగ్‌లో 6, 4, 6 బాదిన రాహుల్ ఢిల్లీకి 6 వికెట్ల విజయాన్ని అందించాడు.

# స్పోర్ట్స్

## సంజూ శాంసన్‌కు జరిమానా..



పరాజయ భారంతో ఉన్న రాజస్థాన్ రాయల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ పై బీసీసీఐ కొరఢా ఝుళిపించింది. బుధవారం గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను అతనికి రూ.24 లక్షల జరిమానా విధించింది. ఈ సీజన్ లో ఇలాంటి తప్పిదానికి పాల్పడటంతో రాయల్స్ కు ఇది రెండోసారి కావడం గమనార్హం. గతంలో రియాన్ పరాగ్ కెప్టెన్సీలో చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ కు పాల్పడినందుకుగాను రాయల్స్ పై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. తాజాగా రెండోసారి కూడా ఇలాంటి పొరపాటు చేయడంతో ప్లేయింగ్ లెవన్ లోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 25 శాతం లేదా రూ.6 లక్షల జరిమానా విధించింది. ఇంపాక్ట్ ప్లేయర్ కు కూడా ఇది వర్తిస్తుందని ఒక ప్రకటనలో తెలిపింది. గుజరాత్ పై తమ ప్రణాళికలు ఫలించలేదని సంజూ పేర్కొన్నాడు. గుజరాత్ తో ఆరంభంలోనే తమ బౌలర్లు ప్రణాళికలకు తగినట్లుగా బౌలింగ్ చేశారని, ముఖ్యంగా గుజరాత్ కెప్టెన్ శుభమాన్ గిల్ ను మంచి ప్లాన్ తో జోఫ్రా ఆర్చర్ ఔట్ చేసినట్లు సంజూ తెలిపాడు. ఆ తర్వాత బౌలర్లు ఎక్కువగా పరుగులు సమర్పించుకోవడం, అనుకున్న దానికంటే 15-20 పరుగులు ఎక్కువగా ఇచ్చారని పేర్కొన్నాడు. అలాగే బ్యాటింగ్ లో కీలకదశలో వికెట్లు కోల్పోవడం కొంపముంచిందని తెలిపాడు. ముందుగా తనతో మంచి భాగస్వామ్యం నెలకొల్పిన పరాగ్ కీలకదశలో ఔటయ్యాడని, ఆ తర్వాత షిమ్రాన్ హిట్ మెయర్ బౌండరీలు బాదుతూ, టచ్ లో ఉన్నప్పుడు, అనవసరంగా తాను ఔటయినట్లు విచారం వ్యక్తం చేశాడు. ఇక ఈ సీజన్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మాత్రమే రాయల్స్ గెలుపొందింది. ఛేజింగ్ లో రెండుసార్లు విఫలమైంది. దీంతో ప్రస్తుతం రెండు విజయాలతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. మాజీ చాంపియన్స్ గుజరాత్ టైటాన్స్ సత్తా చాటుతోంది. నాలుగో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేసును దక్కించుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ పై 58 పరుగులతో విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (82)తో ఆకట్టుకున్నాడు. బౌలర్లలో తుషార్ దేశ్ పాండే, మహీశా తీక్షణకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌటైంది. షిమ్రాన్ హిట్ మెయర్ (52) అద్భుతమైన ఫిఫ్టీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది.


## ఆసియా ఛాంపియన్ షిప్ నుంచి సింధు ఔట్

### యమగుచి చేతిలో సింధు ఓటమి

2025 ఆసియా ఛాంపియన్ షిప్ లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్ లో నెగ్గిన సింధుకు హోరాహోరీగా సాగిన రెండో రౌండ్ లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్ కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జపాన్?కు చెందిన యమగుచితో సింధు గురువారం రెండో రౌండ్ లో ఢీ కొట్టింది. ఈ మ్యాచ్ లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్ లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్ లో సింధు కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో



సెట్ ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. డూ ఆర్ డై సెట్?లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్?లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. కాగా, గత నాలుగు టోర్నమెంట్?ల్లో సింధు రెండో రౌండ్ దాటకపోవడం గమనార్హం.సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్ షిప్ లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం ముగిసింది. పురుషుల సింగిల్స్?లో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్?లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. ఇక కుల్వంత్?తో ఢీ కొట్టిన కిరణ్ 21-19 13-21 16-21 తేడాతో పరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్?డ్ డబుల్స్?లో భారత జోడీ ధ్రువ్ కపిల- తానిషా కాస్ట్రో క్వార్టర్ ఫైనల్?కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్ వీ- నికోల్ గొంజాలెస్ చాన్?ను ఢీ కొట్టింది . ఈ రౌండ్?లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్?కు దూసుకెళ్లింది.



# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

## హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.



# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

## యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ

రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.



# నిశీధిలో ఉషోదయంలా

## అందాల రాశి..

టాలీవుడ్ ఇండస్ట్రీలో రాణిస్తున్న తెలుగమ్మాయిలలో రూప కొడువాయూర్ ఒకరు. చూడచక్కని రూపం.. సహజమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. ఇప్పుడిప్పుడే తెలుగు చిత్రపరిశ్రమలో వరుస ఆఫర్స్ అందుకుంటూ బిజీగా మారుతుంది.ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమాతో 2020లో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమాతో మరోసారి థియేటర్లలో సందడి చేసింది ఈ వయ్యారి.అందం, నటనపరంగా మంచి మార్కులే అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు సారంగపాణి జాతకం సినిమాలో నటిస్తుంది. ప్రియదర్శి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమా రిలీజ్ కానుంది.అటు సినిమాలతో బిజీగా ఉంటూనే.. ఇటు సోషల్ మీడియాలో వరుస ఫోటోషూట్స్ షేర్ చేస్తుంది రూప కొడువాయూర్. తాజాగా ఈ అమ్మడు షేర్ లేటేస్ట్ ఫోటోస్ కట్టిపడేస్తున్నాయి. నిశీదిలో మెరిసిన ఉషోదయంలా కనిపిస్తుంది.రూప కొడువాయూర్.. ప్రస్తుతం తెలుగులో సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఈ ముద్దుగుమ్మకు అంతగా ఆఫర్స్ రావడం లేదు. కానీ నెట్టింట మాత్రం మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది.

# మెగా అప్‌డేట్..

## 'విశ్వంభర' నుంచి ఫస్ట్ సింగిల్



టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. ఈ సినిమా కోసం మెగా అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే గత ఏడాది దసరా కానుకగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి కీలక అప్‌డేట్‌ను వెల్లడించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రామ రామ అంటూ ఈ ఫస్ట్ సింగిల్ రాబోతుండగా.. ఈ సందర్భంగా బాల హనుమాన్‌లతో చిరంజీవి ఉన్న కొత్త పోస్టర్‌ను పంచుకుంది. మరోవైపు ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు తెలుస్తుంది.సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

# మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com